
# ఐకమత్యం



పరంధామయ్యగారు మహాలక్ష్మమ్మగారూ ఎప్పుడేనా సరదాగా నవ్వుకుంటూ కబుర్లు చెప్పుకుంటూండగా చూసినవాళ్ళు చాలా అరుదు. వారి ఆకారాలెంత భిన్నమో ప్రకృతులు కూడా అంత విరుద్ధమూను. ఒకరు ఎడ్డెం అంటె మరొకరు తెడ్డెమనవలసిందే. మహాలక్ష్మమ్మగారు సన్నగా ఈనెపుడకలా ఊదితే పడిపోయేటట్టుగా ఉంటుంది. పరంధామయ్యగారు ఒడ్డూ పొడుగూ ఉన్న మనిషి. పెద్దమీసాలు, మిడిగుడ్లూ. పిల్లని కోపచ్ఛాయతో చూడడానికే కొంచెం భయంకరంగా ఉంటాడు. ఈ దేహబలాధిక్యత చూచుకునే మొదటి రోజుల్లో భార్యమీద దురుసు చేయి చేసుకునేవాడుకూడా. మహాలక్ష్మమ్మగారు ఏమాత్రమూ తీసిపోయేదికాదు. ఆమెకు బ్రహ్మాయుధం లాంటిదొకటి ప్రసాదించాడు భగవంతుడు. దాంతోనే భర్తతో ఎన్నో యుద్ధాలలో నెగ్గగలిగింది. ఎటువచ్చీ కొడుకూ కూతుళ్లు పెద్దవాళ్ళైన తరువాత పరంధామయ్యగారు చేతిని అదుపులో పెట్టక తప్పింది కాదు. అందువల్ల ఇప్పుడు నోటిపోటీ మాటలూ, దెప్పి పొడుపులూ. నెటకోరాలు మొదలైన వివిధమైన విచిత్రమైన ఆయుధాలతోనే చిన్న చిన్న సంగ్రామాలు సాగుతుంటాయి. పొద్దున్న కాఫీతోనే ప్రారంభమవుతుంది పోరాటం. ఏదో సణుగుడుండా

వాసమూర్తి

ఆయన కాఫీ తాగలేదు. దానికి జవాబు చెప్పకుండా ఆమె ఉండలేదు. అది మొదలుకొని రాత్రి పక్కల మీద చేరేవరకు వారికి పోట్లాడుకోవడానికి కావలసినన్ని అవకాశాలు. పరంధామయ్యగారు భార్యను ప్రత్యేకంగా పిలిచి పోట్లాడుతారు. అప్పుడప్పుడు ఈ పోట్లాటను విసిగి మహాలక్ష్మమ్మగారు "మీతో ఎవరూ పడలేరు. నా కొడుకుదగ్గరకు పోతాను" అనేది. "నీ కొడుకే! నా కొడుకు కాదూ? నేనూ పోతాను. కోడలుపిల్ల చక్కగా చేసి పెడుతుంది. సుఖంగా అనుభవించవచ్చు" అంటారు పరంధామయ్యగారు. అంటారే కాని కొడుకుఇంట్లో వాళ్ళకు తోచేది కాదు. పదిహేనురోజులకో నెలకో తిరిగి వచ్చేసేవారు.

వారికొక్కడే కొడుకూ ఒక్కతే కూతురూ. ఇద్దరికీ పెళ్ళిళ్ళయ్యాయి. కాపురాలు చేస్తున్నారు. కొడుకు బొంబాయిలో ఉద్యోగం చేస్తున్నాడు. పరంధామయ్యగారికి ఊరికి దగ్గరలోనే ఇరవై ఎకరాల భూమి ఉంది. ఉండేందుకు ఇల్లు ఉంది. ఆయనకు ఏ ఉద్యోగం చేయవలసినపని లేకపోయింది. అందుకే ఆయనకు భార్యతో పోట్లాడుకుందుకు కావలసినంత ఖాళీ. అదే ఆయన కాలక్షేపం, ఉద్యోగమూను.

వారి ఇల్లు చిన్నదే అయినా ఇద్దరికీ ఎక్కువే. కొడుకూ కూతురూ వెళ్ళిపోయిన తరువాత పోనీ సాయంగా ఎవరొకరుంటే బాగుంటుందనుకొని హాలులోనూ, వంటవసారాలోను మధ్యగా వెదురుతడిక పెట్టి అదో ఒక భాగంగా చేసి ఒక గుమాస్తాకు అద్దెకిచ్చారు కూడా. గుమాస్తా పిల్లా మేకాతో వచ్చిపడ్డాడు. ఇంకేముంది రెండు కుటుంబాలకు ఒక చిన్న మహాభారత యుద్ధం ప్రారంభమయింది. మహాలక్ష్మమ్మగారికి ఎంతో ఆచారం, ఛాదస్తమూను. అందువల్ల పొద్దస్తమానం గుమాస్తా పిల్లలను తిడుతూ తూలనాడడంతోనే సరిపోయేది. పరంధామయ్యగారికి కూడా గుమాస్తాగారి పిల్లలు చీమబొంగరాలా ఇల్లంతా తిరుగుతూంటే కంపరమెత్తినట్టుండేది. గుమాస్తా కాస్త గట్టిగా కాండ్రించి ఉమ్మేసినా, గోడకు మేకు కొట్టినట్టు చప్పుడైనా పరంధామయ్యగారు అదిరిపడేవారు. ఆ గుమాస్తా కాపురం వెళ్ళగానే ఇక మళ్ళీ అద్దెకివ్వకూడదని ఒట్టేసుకున్నారు పరంధామయ్యగారూ మహాలక్ష్మమ్మగారూ వేరువేరుగా.

ఆ వేళ ప్రొద్దున్న పరంధామయ్యగారు మామూలుగా వీధివసారాలో పడక కుర్చీలో కూర్చుని పేపరు చదువుకుంటున్నారు. ఆయనకు వంటింట్లో భార్యకు వినిపించేటంత బిగ్గరగా చదవడం అలవాటు. ఈ చదవడంగురించి కూడా చాలా యుద్ధాలు జరిగి

ఉన్నాయి. ఈ వేళకూడా ఆయన పురాణం చదివినట్లు చదువుకుంటూ ఉండడంలో వీధిలోనుంచి ఎవరో వచ్చి కేక వేయడం వినలేదు. నాలుగుసార్లు కేక వేయగా ఆయన అదిరిపడి "ఎవరు? ఏమిటి?" అని అడిగారు.

"నేనండీ. మీ యింట్లో అద్దెకు వాటా లేమైనా ఉన్నాయా అండి" అని అడిగాడు ఆగంతుడు.

"అద్దెకా! లేవు' అని కనుబొమలు చిట్లించుకొని పేపరు మళ్లీ తీసుకున్నారు పరంధామయ్యగారు. వచ్చిన ఆయన వెళ్లిపోతున్నాడు వీధిగుమ్మం దిగబోతుండగా పరంధామయ్యగారు ఎందుకో వెనక్కి పిలిచారు. ఆయన ఆశతో పరుగెత్తుకువచ్చాడు. పరంధామయ్యగారు తన తెల్ల ఫ్రేము కళ్లజోడులోనుంచి అమనిషిని ఎగాదిగా చూసి అతనిని అడిగారు: 'మీ పేరేమిటి?"

"కామేశ్వర రావండి"

"ఏం చేస్తున్నారు?"

"ఈ మధ్యనే ఇక్కడ ఒక హైస్కూలులో సైన్సు టీచరుగా చేరానండి."

"పెళ్ళయిందా?"

"అయిందండి."

"ఎంతమంది పిల్లలు?"

"ఉహూ.. ఇంకా లేరండి."

"భార్య కాపురానికి వచ్చిందా?"

"ఆ వచ్చిందండీ" అన్నారు కామేశ్వరరావు, కొంచెం సిగ్గుపడుతూ. ఎందుకీ ప్రశ్నలు? ఒకవేళ అద్దెకు వాటా ఏమైనా ఇస్తారేమోనని ఆశతో.

"కొత్త కాపురమన్నమాట. సరే మీరు పిల్లిపిల్లలు కానీ, కుక్కపిల్లలు కానీ పెంచరు గదా?"

"లేదండీ, అట్లాంటి వేమీ పెంచమండి"

"గోడలకు ఎక్కడపడితే అక్కడ మేకులు కొట్టరుగదా?"

"కొట్టమండీ." కామేశ్వరరావుకు ఆశ ఎక్కువైంది. "ఏమండీ వాటా చూపిస్తారా?" అన్నాడు.

'వాటా ఏమీ లేదు. మా యింట్లో అద్దెకివ్వం" అన్నారు పరంధామయ్యగారు మళ్లీ పేపరు చేతిలోకి తీసుకుంటూ.

'సరి వెళ్లివస్తానండి' అంటూ వెనక్కి తిరిగాడు కామేశ్వరరావు ఆశాభంగంతో.

మళ్ళీ మధ్యలో కేకేశారు పరంధామయ్యగారు. కామేశ్వరరావు వెనక్కి వచ్చాడు. 'అంతటా వాకబు చేశావా నాయనా' అన్నారు.

"ఆ, ఇంచుమించు ఊరంతా తిరిగానండి. ఎక్కడా వాటాలు ఖాళీ లేవండీ" అన్నాడు కామేశ్వరరావు పరంధామయ్యగారి ప్రవర్తనకు ఆశ్చర్యపోతూ.

పరంధామయ్యగారు ఆలోచించి ఆలోచించి "ఏమైనా సాయంత్రం కనిపించు ఒకసారి. చెపుతాను నాయనా" అన్నారు.

"అలాగేనండి. ఐదుగంటలకు వస్తాను" అని చెప్పి ఉత్సాహంతో వెళ్ళిపోయాడు కామేశ్వరరావు.

మరి కాసేపటికి పరంధామయ్యగారు లోపలికి నడిచారు. "ఏమేవ్" అని పిలిచారు. ఆవిడ పులుసు తిరగమోత పెడుతూ ఆయనమాట వినిపించుకోలేదు. 'నిన్నే నే చెవిటిఘటమా" అని గట్టిగా అరిచారు పరంధామయ్యగారు. ఆవిడ "అప్పుడే వచ్చారేమిటి ఇంకా వంట కాందే" అంది. "బాగానే వచ్చింది చెముడు ఇంత వయసు కొంపోయ్యవసి వచ్చేటట్టుంది" అన్నారు ఆయన.

"తిరగమోత పెడుతున్నాను. ఒక మాట వినిపించుకోపోయినంతలో చెవిటి దానిని అయిపోవాలేమిటి? ఇంకా భగవంతుడు కాపాడుతున్నాడులెండి మీ శాపాల నుంచి."

"సరే కాని, రేపు మనింట్లో ఒకరు ప్రవేశిస్తారు. మళ్ళీ అవతలిభాగం వేరుచేసి అద్దెకివ్వాలనుకుంటున్నాను."

"అద్దెకా! నాతో చెప్పనేలేదే!"

"ఏం, నీ పర్మిషన్ తీసుకోవాలేమిటి కూడా! నాకాగతి రాలేదులే!"

"వెనక జరిగిన అనుభవంతరువాత కూడా ఎలా ఇస్తానని మాట ఇచ్చారు?"

"అప్పుడు పిల్లామేకా ఉన్న గుమాస్తా సంసారం. ఇప్పుడు ఇద్దరే. మొగుడూ, పెళ్ళామూను. కొత్తకాపురము."

"మరి నా మడిమాటేమిటండీ. ఈ పడుచువాళ్లకసలు తెలియవు మడీ ఆచారాలు"

"నీ చాదస్తపు ఆచారాలకోసం ఇల్లద్దెకివ్వడం మానుకోమంటావా?"

## నిర్వచనం

గురు : మనవాళ్లు చేసే ఉపమానాల్లో ఉద్దేశ్యాలు అమోఘంరా శిష్యా.

శిష్య : ఏమిటది గురూ?

గురు : సంసారం నందనవనం అన్నారు కదా. వనంతో పోల్చింది దేనికి? వనం దావాగ్నికి ఆహుతి అయినట్లే సంసారాలు కోర్టు దావాల వల్ల పుట్టిన అగ్నికి ఆహుతి అయిపోవటం చూసి అనుభవించి ఈ మాట అన్నారు.

శిష్య : ఆహా! దావాగ్నికి ఇంతవరకు ఈ నిర్వచనం ఎరగనుకదా!

"ఇచ్చుకోండి. నాకేం పట్టింది. ఒకప్పుడు నా మాట విన్నారు కనుకనా?"

"ఎందుకు వినాలి. ఎక్కడ రాశి ఉందంట నీ మాటే వినాలని. ఇల్లు నేను కట్టించానా. నువ్వు కట్టించావా? నే నన్నాను. జరిగితీరవలసిందే."

"సరేకాని కొత్త గోడలకు మేకులూ అవీ—"

అంటూండగానే "అవన్నీ నాకు తెలుసులే. నీ సలహా ఎవడూ కోరలేదు" అంటూ ఇవతలికి వచ్చారు పరంధామయ్యగారు.

ఆ సాయంత్రం అన్నమైనుకే కామేశ్వరరావు వచ్చాడు. అంతకుముందే పనివాళ్ళను పిలిపించి, తడికలు దింపించి, అద్దె భాగం ఏర్పాటు చేసి వేశారు పరంధామయ్యగారు. తన షరతులు మళ్ళీ ఒకసారి వినిపించారు. మహాలక్ష్మమ్మగారు కూడా మడీ మైల విషయంలో కొత్త జాగ్రత్తగా ఉండడం, దొడ్లో మొక్కలమీద చేయి వేయకపోవడం వంటి తన షరతులేవో కూడా చెప్పింది. కామేశ్వరరావు అన్నిటికీ ఒప్పుకున్నాడు. అప్పుడే అడ్వాన్సు ఇచ్చి ఇంటికి తాళం వేశాడు. మరి నాలుగు రోజులకు భార్యను తీసుకు వచ్చాడు.

సుశీల రాగానే పరంధామయ్య గారికీ, మహాలక్ష్మమ్మగారికీ నమస్కారం పెట్టింది. దానితోనే సగం గెలుపు సాధించేసింది. మహాలక్ష్మమ్మగారు వేసిన ప్రశ్నల పరంపరకు సిగ్గుపడుతూనే సమాధానాలిచ్చింది. తనవాళ్లను గురించీ, తనకోసం ఎంత కట్నమిచ్చినదీ, అత్తవారు ఏమి పెట్టినదీ, అత్తవారింట్లో వాళ్లను గురించీకూడా—కొద్దిగా—అతి కొద్దిగా 'వారి'ని గురించి కూడా. తాను స్కూలు ఫైనలు పాసయ్యానని కూడా చెప్పింది. మహాలక్ష్మమ్మగారు బుగ్గలు నొక్కుకుంది ఇవన్నీ వింటూ. తన కూతురు కోడలూ కూడా థర్డ్ ఫారము దాటలేదు. ఆవిడకు సుశీల మీద అపారమైన ప్రేమ పుట్టుకు వచ్చింది. తను చేసిన కూరలూ పచ్చళ్ళూ ఇవ్వడం మొదలుపెట్టింది. మాటిమాటికీ సుశీల దగ్గరకు వెళ్ళి అడగని సంగతులన్నీ ఇస్తోంది. సుశీల చాలా మొహమాటపడుతూ "వద్దండీ, పిన్నిగారూ" అంటూనే ఉంది కాని పిన్నిగారుమాత్రం ఆమెను వదిలిపెట్టడం లేదు.

మహాలక్ష్మమ్మగారు మొగుడితో చెప్పింది "ఆపిల్ల కెంత వినయం! స్కూలు ఫైనలు చదివింది అయినా ఎంత మొహమాటం, ఎంత సిగ్గూ! నేను కూరలూ అవీ ఇస్తూంటే వద్దులెండి అంటుంది. పాపం కొత్తసంసారమా ఎలా నడుపుకోవాలో చెపుతానంటే కూడా మొహమాట పడుతుంది గదా యే."


"ఆమె నీ మొహం తగలెయ్య మాటిమాటికీ

అందమునకు
ఆరోగ్యమునకు
వసంత్
చందన
సబ్బు



వసంత్ సోప్ వర్క్సు లిమిటెడ్,
వసంత్ నగర్ * మదరాసు.

జనిత్
కుట్టు యంత్రములు
కొనండి




మీకు కలిగే లాభములు :

1. శబ్దంలేని సునాయాసమైన నడక.
2. శ్రమలేని సేవ.
3. విడిభాగములు యితరవానితో మార్చుకో వచ్చును.
4. ఎన్నుకొనుటకు నడక, కాలి, చేతి, ఎలెక్ట్రికల్ నమూనాలు కలవు.

తయారుచేయువారు

ది బ్రిటిష్ మిషనరీ సప్లయిస్ కంపెనీ
186, మౌంట్ రోడ్ - మద్రాసు-6.

ఆథరైజ్‌డ్ డీలర్లు :

అమలాపురం : జనిత్ సూయింగ్ ఏజెన్సీస్, మెయిన్ రోడ్.
విశాఖపట్నం : మెసర్స్ కాళం ఏజెన్సీస్. వైజాగ్ కఫేకు యెగువ.
నెల్లూరు : ఆంధ్రా సూయింగ్ మెషీన్ కంపెనీ.
శ్రీకాకుళం : భారతం సత్యనారాయణ.
నెల్లూరు : వి. రామావరం, రంగనాయకులపేట.

ప్రతినిధులు లేనిచోట ప్రతినిధులు కావలెను.


# ★ ఐకమత్యం ★

అపిల్ల వద్దంటున్నా వెళ్లి వడ్డావేమిటే పానకంలో పుడకలా! నీవసలు లేకపోతే ఆమెకే ప్రమాదమూ రాదు. వాళ్లు పడుచు మొగుడూ పెళ్ళాలు. నువ్వు అస్తమానూ తయారైతే వాళ్ళకు ఇబ్బందిగా ఉంటుంది" అన్నారు పరంధామయ్యగారు.

అయినా మహాలక్ష్మమ్మగారు సుశీలదగ్గరకు వెళ్లకుండా ఉండలేకపోతోంది. పరంధామయ్యగారు మోతాదు కొంచెం పెంచారు. గట్టిగా చీవాట్లు పెట్టారు. అటు సుశీలకూడా ఇటు ఈవిడ వస్తోందని అలికిడి తెలియగానే ఏదో పనున్నట్లు వీధిగదిలోకి వెళ్లిపోయేది. దానితో మహాలక్ష్మమ్మగారికి కొత్త కాలి కుదుగు వచ్చింది. అయినా ఆవిడ దృష్టి ఎప్పుడూ ఆ కొత్త సంసారం మీదే ఉంటోంది.

మొదట్లో కొన్నాళ్ళు పక్కవాటాలోనుంచి సుశీలమాట అంతగా వినిపించేది కాదు. కామేశ్వరరావు మాటే వినిపించేది. సుశీల ఏదో గొణుగుతూండేది. క్రమంగా నాలుగురోజులు పోయేటప్పటికి ఆమె మాటలు కూడా వినిపించసాగాయి. మాటలు నవ్వులవరకూ వెళ్ళాయి. పడుచు దంపతులు అస్తమానూ ఏవో కబుర్లు చెప్పుకుంటూ నవ్వుకుంటూన్నారు. వాళ్లు కిలకిలమంటూంటే ఇవతల పరంధామయ్యగారూ మహాలక్ష్మమ్మగారు ఉలిక్కిపడుతున్నారు. అంత పెద్ద ఆవిడ మహాలక్ష్మమ్మగారు తడికలో ఉన్న చిన్న బెజ్జంలోనుంచి చూడసాగించింది. కన్నదెల్లా ఆవిడను ఆశ్చర్య సంభ్రమాల్లో ముంచెత్తోంది. ఇవతలిగదిలో భర్తదగ్గరకు వచ్చి చెప్పితేకాని ఊరుకోలేకపోయింది." చూడండి పెళ్లామంటే ఎంత మక్కువో, రోజూ మల్లెపూలో గులాబీపూలో ఏవో ఒకటి లేకుండా అతను ఇంటికి రాకుండా ఉండడుకదా. ఎంత ముచ్చటో!"

"వయసులో ఉన్నవాళ్లకు కాక నీకూ నాకూనా ముచ్చటలు!" అన్నారు పరంధామయ్యగారు.

"మహా వయసులో ఉన్నప్పుడు వెలిగించినట్లు! "ఓ అర్ధణా సెబ్బులు ఇవ్వండి మల్లెపూలు కొనుక్కొంటాం" అంటే ఏదో ఆస్తి పోతున్నట్టే చూసేవారు. ఎన్నడైనా ఒక్క పతడా అంటూ వుంటేదా జన్మకి!"

నీ మొహం చూస్తే ఎవడికేనా ముచ్చట్లు సరదాలు తీర్చబుద్ధివేస్తుంది కూడానే! పక్షిఆకారం నువ్వూను. ఏదో తెలియని ఈడులో పెద్దవాళ్లు మెడకి కట్టేశారు గుదిబండలా."

"ఓ యబ్బో మీరు మహా మన్మథులైనట్లు. చూస్తేనే చాలు కడుపు నిండిపోతుంది. యమధర్మరాజు రూపం మీరూను. నా కర్మ కొద్దీ మీకు కట్టబెట్టేశారు."

"ఓసి నీ మొహం తగలెయ్యా. నన్ను యమధర్మరాజంటావే. ఎంత బరితెగించిపోయావే. ఇప్పటికే ఇంత పొగరుతో ఉన్నావు. నీకే ముచ్చట్లు తీర్చి నెత్తికెక్కించుకుంటే ఏమైనా ఉందా—"

ఇంతలో అవతలి గదిలోనుంచి నవ్వులు వినిపించాయి. ఇద్దరూ ఒక్కసారి ఆగిపోయారు. మళ్లీ పరంధామయ్యగారన్నారు. "నన్నంటావుకాని చూడు ఆ పిల్ల రోజూ భర్తకోసం ఎలా ఎదురుచూస్తూ ఉంటుందో. నువ్వూ వున్నావు దేనికి. ఎప్పుడేనా కొత్త తలకు నూనె రాయమన్నా మరొకటి చెయ్యమన్నా తడుముకోకుండా 'చెయ్యాల్కోలేదు' అనే జవాబు సిద్ధం. అసలు పగలు పన్నెండుగంటల్లో పదిగంటలు మడితో దస్తూనే ఉంటావుగదా."

మహాలక్ష్మమ్మగారు తన ధోరణిలో తను చెప్పుకుపోసాగింది. అతను చదువుకున్నవాడా అయినా ప్రతిపనికీ భార్యకు సాయపడుతున్నాడు. పొయ్యిలో పొగకు కళ్లు చిల్లడుతుంటే వచ్చి విసిరిపెడ్తున్నాడు—"

"అంటేనన్ను కూడా మీలాగే ఆడంగాడిలా నీ వెనకాల తిరుగుతూ అన్ని పనులూ చేయమనేమిటే అర్థం. అదిమాత్రం నావల్ల కాదు."

"కొత్త పెళ్ళానికి చెయ్యి ఆసరా ఇచ్చినంతలోనే ఆడంగి అయిపోవాలా. అతని కేమిటి రాజాలా ఉద్యోగం చేస్తుంటేను."

"నేను ఉద్యోగం చేయటంలేదనేనా నీమంటకి నాకెందుకే అంతఅవస్థ. శుభ్రంగా ఇరవై ఎకరాలు బంగారంలాంటి మాగాణి ఉంది. నేనొకడికింద పనిచేస్తానా. నేను ఉద్యోగం చేస్తే నేం చేయకపోతే నేం నీకు లోటువచ్చినప్పుడుకదా."

"ఏంలోటుకీ అనుకుంటే అన్నిలోటే. ఈమాత్రం అన్నంమెతుకులు ఎక్కడేనా పనిచేసే దాసీమనిషికి, వంటమనిషికి దొరుకుతాయి. ఆ అబ్బాయి ఇలా భార్యకు సాయపడుతున్నాడుకాబట్టే ఆపిల్లకూడా మొగుడి పని ఎంతో చేసిపెట్టోంది. ఏవో పుస్తకాలు చదివి వినిపిస్తోంది. బడిపనిలా వుండి ఎదో రాసిపెట్టోంది కూడా" అని ఆవిడ లోపలకు పోయింది.

సాయంత్రం మళ్లీ పరంధామయ్యగారి దగ్గరికి పరిగెత్తుకువచ్చింది ఆవిడ "మాశరండీ వాళ్ళ చేతలు అతను లోపలికివచ్చి టిఫిను తీసుకుంటూ ఉత్తరాలేమైనా వచ్చాయా అని అడిగాడు. ఆ సుశీల

ఈ పూరం వచ్చాకే దా... ఎంతమంది అతని కళ్ళుమూసి "ఎక్కడినుంచి వచ్చానో కనుక్కోండి" అంటూ అతను కనుక్కునేవరకూ ఇచ్చింది కాదు. అతనేం ఇక్కడ పేపిటి? మరి కొంసేపటికి పెళ్లాం కళ్ళు మూసి "నీకోసం ఏమి తెచ్చానో కనుక్కో" అంటూ ఆడించి చివరికి చూపించాడు. ఏమిటో నాకు కనిపించలేదు కాని. అంతా సినిమాల మహాత్మ్యం. దిక్కుమాలిన సినిమాలు! ఎంత తెగించేస్తున్నారు అందరూ. ఎవరైనా చూస్తారని ఐనా లేకుండా."

"ఎవరూ చూస్తారేమిటే! నువ్వు తొడిగలో నుంచి చూసావని వాళ్ళనుకుంటారేమిటే. వాళ్ళు పడుచువాళ్ళు. చిలకా గోరింకలా ఉంటున్నారు. వాళ్ళని చూసి నువ్వు కళ్ళల్లో నిప్పులు పోసుకుంటావేమిటే!"

"నేనేం నిప్పులు పోసుకోవడం లేదు. ముచ్చటపడుతున్నాను."

"అలాంటి ముచ్చటలు మన జీవితంలో లేవే అని ఏడుస్తున్నావు కూడాను. ఇప్పుడే మొదలుపెట్టలేకపోయావా నిన్ను నా మెడకి నన్ను నీ మెడకి బిగించేశారులే ఇలాగే వెళ్ళాలి జీవితం" అన్నారు పరంధామయ్యగారు కోపం నిబ్బరిస్తూ.

మరి కొద్దిసేపటికి విసుగుపోవడం పరంధామయ్యగారి వంతైంది. కామేశ్వరరావు భార్యను తనతో కూడా షికారుకు రమ్మని చాలాసేపు నుంచీ బలవంతం చేస్తున్నాడు. కాని ఎవరేనా ఏమైనా అంటారేమోనని భయంతో సుశీల ఒప్పుకోలేదు. "ఎవరేనా ఏమనుకుంటే మనకేం. వాళ్ళ నాడు మొగాలు ముడుచుకొంటే మనంతట మనం పాపమవుతాయి" అన్నాడు కామేశ్వరరావు. చివరికి ఆ వేళ ఎలాగో ఒప్పుకుంది సుశీల. తెల్ల నిక్కరు చొక్కా క్రాపు ఫులెన్ గుండెలో అన్వరా చేసుకొని చక్కగా తయారయ్యాడు కామేశ్వరరావు. ఎర్రటి బొద్దుగా ఉన్న తెల్ల మినూరు క్రేప్ చీర, నల్ల సిల్కు జాకెట్టుతో తలలో మల్లెపూల దండతో సుశీల బయలుదేరింది. ఇద్దరూ వెళ్తుంటే పరంధామయ్యగారు భార్యను పిలిచారు చూడమని. వాళ్ళు వీధిలోకి వెళ్ళిపోతుంటే పరంధామయ్యగారు మెల్లగా అన్నారు. "నాకు వీళ్ళ వేషాలు అంతకంతకు మితిమీరిపోతున్నట్లున్నాయి. మొగుడూ పెళ్ళాలు అలా షికారు బయలుదేరడమా?"

"ఏమీకాలేదండి మన అబ్బాయీ కోడలూ బొంబాయిలో రోజూ సాయంత్రం షికారు వెళ్లరూ? అయినప్పుడు వీళ్ళేం తప్పు చేశారు?"

"అది బొంబాయి. అక్కడ తప్పులేదు. సాయంత్రం షికారు వెళ్ళకపోతేనే తప్పు. కాని ఈ అమలాపురంలోనా ఈ వేషాలు! కొంచెం మందలిస్తే మంచిదేమో!"

"మీరు పుణ్యమూర్తి అలాంటిదేమీ చేయకండి. వచ్చినప్పుడే నిజంగా మీకే ఒగ్గజాలని తపం ఎక్కువ. వాళ్ళ బాగోగులు వాళ్ళకు తెలుసు. మీరేం సలహా చెప్పనక్కర్లేదు" అంది మహాలక్ష్మమ్మగారు మొగుడిని అంటిపోవడానికి మంచి అవకాశం చూసుకొని.

"నిన్నెవరూ సలహా యివ్వమనలేదు ముందు నోరు మూసుకుపో" అని మండిపడ్డారు పరంధామయ్యగారు.

ఆ 'చిలకా గోరింకల' గురించి ఇంత ఘర్షణ పడుతున్నా వృద్ధదంపతులకు వాళ్ళ మీద నిజంగా అంత కోపం లేదు. నారంటే వారికి అనేక అప్యాయత ఏర్పడింది. సుశీల మహాలక్ష్మమ్మగారిని పిన్నిగారంటూ ఎంతో చనువుగా పిలుస్తూ భర్త లేనప్పుడు ఆవిడతో ఎన్నో కబుర్లు చెపుతూ ఉంటోంది. అటు కామేశ్వరరావుకూడా పరంధామయ్యగారిని మన్నన చేస్తూ తరచు పలకరిస్తుంటాం




చిత్రం:
విరంకి ఉమామహేశ్వరి, మద్రాసు.

టాడు తెగవాత పాటేని పాటించక పోయినా. "మీగా పేపరు చదవడం నాకు చాలా నచ్చిందండి ఇల్లో నేను వేరే చదువుతో వక్కరేకపోతోంది. న్యాయం దేనూ నినంతే పరిపోతోంది" అన్నాడు నవ్వుతూ. పరంధామయ్యగారు పొంగిపోయేవారు. ఎటువచ్చీ పరంధామయ్యగారికీ ఆయనభార్యకీ కొంచెం పరధ్యానం ఎక్కువైంది. ఆ ధ్యానం అంతా కామేశ్వరరావు వాటాలోకి వెళ్ళి ఉండడం వల్ల ఈ పరధ్యానంతో వారి మామూలు పోట్లాటలు కూడా కొంతవరకు మరచిపోయారు.

ఇలా ఉండగా ఒకరోజున పరిస్థితి మారిపోయింది. అవతలి వాటానుంచి నవ్వులూ కబుర్లూ ఆగిపోయాయి. కారణం సుశీల పుట్టింటి నుంచి ఉత్తరం రావడం. సుశీల అన్నగారి కూతురు భారసాల కూతురిని అల్లుడిని రమ్మని ఆహ్వానం. అంతకుముందు ఒకసారి కామేశ్వరరావు అత్తవారింటికి వెళ్ళినప్పుడు చేయవలసినంత మర్యాద చేయలేదని అతనికి కోపంగా ఉంది. అతను కోరినది వారు యివ్వలేదు. తరువాత మార్చామన్నారు. అందువల్ల ఈ ఉత్తరం చూడగానే కామేశ్వరరావు "నువ్వు వెళ్లవల్ల నేను రాను" అన్నాడు. సుశీల చెప్పింది. అయినా వినలేదు. రాత్రి భోజనం అయినతరువాత మళ్ళీ తెచ్చింది ప్రస్తావన ఆమె. కామేశ్వరరావు మామగారినీ బావమరిదినీ విమర్శించాడు. సుశీల తనవాళ్ళను వెనకేసుకు వచ్చింది. కామేశ్వరరావుకూ పట్టుదల ఎక్కువైంది. మామగారినీ బావమరిదినీ పిసినిగొట్లు అన్నాడు. ఇంకా ఏమేమో అన్నాడు. దానితో సుశీల మూతి బడాయించేసుకుంది.

ఈ కొత్త పరిస్థితి అప్పుడే పసికట్టేసింది మహాలక్ష్మమ్మగారు. వెంటనే వెళ్ళి భర్తతో చెప్పేసింది, "ఏమండోయి మూలారా. ఇద్దరికీ ఏదో కలహం వచ్చినట్టుందోయ్. ఆ అబ్బాయి అమ్మాయిని గదిమేశాడు. అమ్మాయి మాట్లాడడం లేదు" పరంధామయ్యగారు ఆసక్తితో లేచి కూర్చున్నారు. "ఏమిటే నిజమే!" అన్నారు. "వినండి మీకే తెలుస్తుంది." అంది భార్య. ఆయన నిదానించి విన్నారు. అవతలి వాటాలో పూర్తి నిశ్శబ్దం. "మూలారా ఎంత చిలకా గోరింకలాంటి వాళ్ళకైనా పేచీ ఎలా వచ్చిందో" అంది ఆవిడ. "అప్పుడే మరిచిపోయావు. వాళ్ళేదో మహా పొత్తుగా ఉంటున్నారని పొంగిపోతున్నావు. చూస్తూ ఉండు [illegible] రోజులు గడిచేటప్పటికి వాళ్ళు ఈ అటలా [illegible]

(1[illegible]-వ పేజీ చూడండి)

# ★ ఐకమత్యం ★

(11-వ పేజీ తరువాయి)

తాయి. నలుగురు పిల్లలు పుట్టుకొచ్చేటప్పటికి వాళ్లు మనల్ని మించిపోతారు పోట్లాడుకోవడంలో" అన్నారు పరంధామయ్యగారు తెలిసిన నవ్వుతో.

"అంతే ననిపిస్తోందండోయి. ఆ అమ్మాయి చదువుకున్నది కూడాను. ఈ చదువుకున్న వాళ్లు ఇట్టే మాటాడితే లేచిపోతామని, ఉద్యోగాలు చేసుకుంటామని అంటారుట కూడా నండి."

"ఆఁ. ఈ చదువుకున్న ఆడవాళ్లే విడాకులు కావాలని ఆస్తులు కావాలని మగాడితో సమానంగా హక్కులు కావాలని నానా గొడవ చేసేది. వాళ్ల గోల చూసి ప్రభుత్వం చట్టాలు తయారుచేసిస్తోంది. ఇలాటివాళ్లు అణిగి మణిగి ఉండకపోతే సంసారం ఎలా జరుగుతుంది? ఇక సంసారాలు సాఫీగా ఎలా సాగుతాయి"

"బాగా అన్నారండి. మాలాంటివాళ్లము ఎన్నడైనా ఎంత కోపమొచ్చినా సరే ఈ యిల్లే బ్రతుకూ చావూ అనుకున్నాం కాని వెంగాళించి ఎదిరించాలని మా బుర్రలో ఎప్పుడైనా వచ్చిందాండీ?"

"అవునే వెర్రిమొగమా. మనం ఇంతగా పోట్లాడుకుంటున్నట్లు ఉంటామా నిజానికి మన అంతఃకరణాలు చాలా మంచివే. మన కోపాలు ప్రేమలూ భయాలూ వచ్చినా ఈ కాలంలో రావే. ఇవంతా గోలుగోలు కాలమే. అంతా పైపై మెరుగే." అన్నారు పరంధామయ్యగారు ధర్మసూక్ష్మం చెపుతున్నట్టు.

ఆరోజు భార్యాభర్తల మధ్య పోట్లాట అనేది లేకుండా జరిగిపోయింది.

మర్నాడు పొద్దున్న అవతలి వాటాలో పరిస్థితి ఎలా ఉన్నది గమనించసాగారు. పరిస్థితిలో ఏమాత్రం మార్పువచ్చినట్లు లేదు. కామేశ్వరరావు మాటే వినిపిస్తోంది. తాను చాలాదూరం పోయానని తెలుసుకొని తప్పుదిద్దుకోవడానికి ప్రయత్నిస్తున్నాడు. ప్రార్థిస్తున్నాడు. అయినా సుశీల ఏమాత్రం కరగడం లేదు. మహాలక్ష్మమ్మగారు ఎప్పటికప్పుడు తాజా వార్తలు మొగుడి చెవిలో వేస్తోంది. "మాడు ఇంకా ఎంతవరకు వెళ్తుందో పరిస్థితి, అప్పుడే ఏమయింది" అంటున్నారు ఆయన చిరునవ్వుతో. ఆవేళ ఆయన కాఫీ గడగడ తాగేశారు ఒక్క విమర్శ లేకుండా. మహాలక్ష్మమ్మగారు మునుపటి మాట మరచిపోయింది.

కామేశ్వరరావు సుశీలను ఎంత ప్రతిమాలినా లాభం లేకపోయింది. కావాలని తన్ని తరువాత 'పొరబాటైంది' అంటే ఎవరు ఒప్పుకొంటారు? తన తండ్రినీ, అన్నగారినీ అతను అన్న మాటలు ఆమె హృదయాన్ని దూసుకుపోయాయి. గానితో తలడిల్లిపోతోంది ఆమె. అలాగే వంట చేసింది. పీట వేసి కంచం పెట్టి వడ్డించింది — వేళకు భర్త భోజనం చేసి బడికి వెళ్లడానికి. సుశీల ఎంతకూ పలకపోయేటప్పటికి కామేశ్వరరావుకు కూడా కోపం వచ్చింది. ఏదో లేనిపని వేసుకొని చేసుకుంటూ కూర్చున్నాడు. సుశీల వంటింట్లోనే మోకాళ్లమీద తలపెట్టి కూర్చొని ఆలోచిస్తూ కళ్ళు తుడుచుకుంటోంది. టైము అయిపోయిందే, భర్త భోజనానికి రాలేదే అనేది గుర్తించలేదు. బడికి వెళ్ళే టైము అవగానే కామేశ్వరరావు భోజనం చేయకుండానే బట్టలు వేసుకొని బడికి బయలుదేరాడు. తలుపు చప్పుడవగానే సుశీల ఉలిక్కిపడి లేచి చూసింది. కామేశ్వరరావు మాట్లాడకుండా వెళ్ళిపోతున్నాడు. ఆమె హడలిపోయింది. "భోంచేసి వెళ్ళండి" అంది ఆదుర్దాతో. కామేశ్వరరావు చరచరా వెళ్ళిపోతున్నాడు.

ఇది చూసిన పరంధామయ్యగారు గబగబా చొక్కా వేసుకొని ఖండువా వేసుకొని జోళ్లు పెట్టుకుంటూ పరుగెత్తి కామేశ్వరరావును కలుసుకున్నారు—ఏదో తనకు బజారులో పనున్నట్లు. కామేశ్వరరావు ఆయనను చూసినా ఏమీ మాటాడకుండా నడుస్తున్నాడు. పరంధామయ్యగారే పలకరించారు. 'మీ స్కూలు సరిగా ఎన్నింటికి మొదలెట్టారు?' అని. అతను చెప్పాడు. కాసేపు అదీ ఇదీ మాట్లాడి "అయితే నాయనా నీవు భోంచేసి వచ్చినట్టులేదు. అమ్మాయి కేకేస్తున్నా వినిపించుకోకుండా వచ్చేశావు" అన్నారు.

కామేశ్వరరావు మాట్లాడలేదు. పరంధామయ్యగారు తెలిసినట్లు నవ్వారు. "పెద్దవాణ్ణి కాబట్టి ఇంత చనువుగా మాట్లాడుతున్నాను. మీ యిద్దరికీ ఏదో పేచీ వచ్చినట్లుంది కొడుకా నాయనా" అన్నారు. కామేశ్వరరావు మాట్లాడలేదు "అయితేమాత్రం భోంచేయకుండా రావడమేమిటి? భోజనం చేయకపోతే బడిలో పాఠాలు ఎలా చెప్పగలవు నాయనా. పోనీ ఈ హోటలులో ఏమైనా టిఫినుతీసుకొని మరి వెళ్ళు నా మాట విను" అని ఎంతో ఒత్తిడి చేశారు ఆయన. కాని కామేశ్వరరావు 'నాకు ఆకలిగా లేదండి. అందువల్లనే చేయలేను. అంతకన్న ఏమీ లేదు' అని నడుస్తున్నాడు. "అచ్చే నాయిందు దాస్తావెందుకు" నీకాకలి లేకపోవడమేమిటి? భోజనం చెయ్యకపోతే బాధపడేది నువ్వా ఆమేనా? ఇంట్లో కూడా గాంధిగారి పద్ధతులా? మహాత్ముగారు దేశానికి స్వరాజ్యం తేవడానికి ఆపద్ధతులు అవలంబించారు కాని పిడుక్కీ బియ్యానికీ ఒకటే మంత్రమా? ఇలాచేస్తే ఆడవాళ్ళకు లోకువైనట్టుకదూ. అనుభవంకొద్దీ చెప్తున్నాను నాయనా. ఇలా మెత్తమెత్తగా వ్యవహరిస్తే ఆడవాళ్ళు మరింత నెత్తికెక్కుతారు. వాళ్ళ నడవడిలో పెట్టాలంటే నోరెత్తకుండా చేయాలి. భయం పుట్టించాలి కాని—"అని ఆయన తన సుదీర్ఘ సంసారానుభవం కాచి కషాయంచేసి వడగట్టి చెప్పబోతూంటే దూరాన కామేశ్వరరావు స్కూలు గంట వినిపించింది. "టైమయిపోయిందండి వస్తాను క్షమించండి" అంటూ కామేశ్వరరావు త్వరత్వరగా నడుచుకుంటూ వెళ్ళిపోయాడు. పరంధామయ్యగారు నోరు తెరుచుకొని అతనివైపే చూస్తూ నిలబడిపోయి, తరువాత తేరుకొని తన కాలి ఎక్కు సవసంఖల్ల వెంటనే ఇంటికి బయలుదేరారు.

మహాలక్ష్మమ్మగారు ఎదురు చూస్తూ ఉంది. "ఏమయిందండి" అని అడిగింది కళ్లు ఇంత చేసుకొని. "ఏమవుతుంది. కుర్ర నాగమ్మలు. జీవితం అప్పుడే ఏమి చూశారు? ఎంత చెప్పినా వినలేదు. హోటల్ లో టిఫిను తీసుకోమన్నా ఒప్పుకోలేదు"అని పరంధామయ్యగారు వాలు కుర్చీలో కూలబడ్డారు. "ఉండండి నేను అమ్మాయితో మాట్లాడివస్తాను" అని చెప్పి మహాలక్ష్మమ్మగారు తను చేసిన పచ్చడి కాస్త తీసుకొని సుశీల దగ్గరికి నడిచింది.

సుశీల అలా వంటింట్లో కూర్చునే ఉంది. మహాలక్ష్మమ్మగారు ఏమీ తెలియనట్టుగా అమ్మాయి సుశీలమ్మా నీ భోజనం అప్పుడే అయిపోయిందేమిటి కాస్త గోంగూరపచ్చడి తెచ్చాను వేసుకుంటావేమో అని—ఇదేమిటి ఇలా కూర్చున్నావు. అదేమిటి మీ ఆయనే భోజనం చేయనట్లుందే ఏమిటమ్మా ఏం జరిగింది? అబ్బ అలా కళ్ళనీళ్ళు కుక్కుకుంటూ కూర్చుంటే ఏమిలాభం పెద్దదాన్ని నాతో చెప్పవచ్చుగా. ఏదో పోట్లాటవస్తే అన్నాలు తినడం మానేస్తారా అమ్మా. నువ్వు ఇలా మాడతావు కాని అతను శుభ్రంగా ఏ హోటలులోనో హాయిగా మెక్కివస్తాడు. మగాళ్ళెప్పుడూ ఇంతే నమ్మా. ఆడదాన్ని లోకువ చేసి ఎంతైనా అంటారు. వాళ్ళేమిచేసినా తప్పులేదు కాని అదే మనంచేస్తే తప్పు. మీ వాళ్ళని ఏమన్నా అన్నాడేమిటి?—అనక పోవడమేమిటి కొద్దిగా నాకు వినపడ్డాయిలే—మీ వాళ్ళని అలా అంటాడా! పాపం నీ మనస్సు ఎంత బాధపడుతోందో. అయ్యో పిచ్చితల్లీ నిన్ను చూస్తూంటే నాకు కళ్లనీళ్లు వస్తున్నాయి. లే అమ్మా భోంచెయ్యి. ఈ గోంగూరపచ్చడి

## ★ ఐకమత్యం ★

వేసుకొని తిను. చూడకు. నామాట విను. పెద్దదాన్ని చెపుతున్నాను. ఇలా చేస్తే మరి కొత్త అలుసురాదు. నేను చెప్పినట్లు ఒకపని చెయ్యి మీ నాన్న గారికి ఒక ఉత్తరం ముక్క రాసెయ్యి. మావారిచేత వేయిస్తాను. వచ్చి గట్టిగా గడ్డిపెడతారు మళ్ళీ ఎప్పుడూ ఇలా చేయకుండా – చిన్నపిల్లవి నీకింకా ఏం తెలుసు మగాళ్ళ ఆగడాలు"—అంటూ కళ్ళు తుడుచుకుంటూ, ముడుచుకుపోయి సుశీల భుజంరాస్తూ మహాలక్ష్మమ్మగారు ఎంతో చెప్పుకుపోతోంది కాని సుశీల ఊ అంటే ఒట్టు. ఆఖరికి మహాలక్ష్మమ్మగారు లేచి వచ్చింది.

"ఏమయింది" అన్నారు పరంధామయ్యగారు. "అబ్బే ఆవిడా అలాగే తిష్టేసుకు కూర్చుంటుంది" అని చెప్పింది మహాలక్ష్మమ్మగారు. "ఇద్దరూ ఇద్దరే. చూస్తూ ఉండు కథ ఎంత ముదురుతుందో—సరే కాని ముందు నాకు వడ్డించు. వాళ్ళకోసం మనం మాడడమేమిటి" అంటూ నవ్వి భోజనానికి తయారయ్యారు పరంధామయ్యగారు.

భర్త అలా భోజనం చేయకుండా వెళ్ళిపోవడంతో సుశీలకుండె గిజగిజలాడింది. అతను ఏ హోటలులోనూ ఏమీ తీసుకోడని ఆమెకు తెలుసు. అందువల ఆమె మరింత బేలయిపోయింది. మధ్యాహ్నమే వస్తాడనుకుంది కాని కామేశ్వరరావు అప్పుడూ రాలేదు. సుశీల ఆపూట వండినదంతా దాసీమనిషికివేసి లోపలికి వచ్చి మంచంమీద పడింది. ఆమెకోసం ఎప్పుడో కన్నీరు కారిపోయింది. తనని తాను తిట్టుకుంటోంది ఎంతపని చేశానని. మూడున్నర దాటేసరికి మాని దటుక్కున లేచి పొయ్యి వెలిగించి వంటచేసేసింది. భర్తకోసం ఎదురుచూస్తూ నిలబడింది. ఆ కథ ఎలా నడుస్తుందో అని కుతూహలంతో పరంధామయ్యగారూ మహాలక్ష్మమ్మగారు ఎదురుచూస్తున్నారు. ఏడుగంటలవేళ లోతుకుపోయిన కళ్ళతో కామేశ్వరరావు వచ్చాడు. అతనిని చూసేటప్పటికి సుశీల నీరైపోయింది. గబగబా లోపలికి పరిగెత్తి పీట వేసి కంచం పెట్టి, మంచినీళ్ళు పెట్టి వడ్డించింది. కామేశ్వరరావు లోపలికి వచ్చి మాట అనకుండానే కాళ్ళు కడుక్కొని వెళ్ళి కుర్చీలో కూర్చున్నాడు. సుశీల వచ్చింది. అతని భుజంమీద చెయివేసింది. కామేశ్వరరావు ఆమె కళ్ళలోకి ఒక్కసారి చూసి తలవంచుకున్నాడు. 'సరే ఇంకా ఆగ్రహమెందుకండి. నేనే ఓడిపోయాను లెండి నాకు బాగానే శిక్ష వేశారు బాగా బుద్ధివచ్చేట్లు. లేవండి భోజనానికి రండి. రాకపోతే నామీద ఒట్టే" అంటూ అతనిని చేయిపట్టుకొని వంటింట్లోకి లాగుకు వచ్చింది. అతను పీటమీద కూర్చోలేదు. ఆమె కూర్చోబెట్టింది అతను కలుపలేదు. సుశీల "ఇంకా మానరూ చంటిపిల్లవాడిలా ఏమిటీ పట్టుదల" అంటూ తానే కలిపింది. అతను తీసుకోలేదు తానే ముద్దచేసి అతని నోట్లో పెట్టబోయింది. "ముందు నువ్వు" అన్నాడు కామేశ్వరరావు. సుశీల పక్కున నవ్వింది. కామేశ్వరరావు కట్టిన ఆఖరి కట్ట తెగిపోయింది.

మహాలక్ష్మమ్మగారు బుగ్గలు పొడిచేసుకుంది. భర్తదగ్గరికి పరుగెత్తింది. "ఏమండోయి అయిపోయింది—" అంది. "ఏమిటయింది" అన్నారు పరంధామయ్యగారు. "జాగ్రత్తగా వినండి ఏమయిందో తెలుస్తుంది" అంది ఆవిడ. అటునుంచి నవ్వులతో కబుర్లు జోరుగా వస్తున్నాయి 'ఇద్దరూ ఒకే కంచంలో తింటున్నారు. అతను ఆమెకి, ఆమె అతనికి పెడ్తోంది. అబ్బ! అబ్బ!" అంది మహాలక్ష్మమ్మగారు. "చూడండి మీరేదో మహా తెలిసినట్లు కథ చాలా ముదురుతుందన్నారు. వాళ్ళిట్టే కలిసిపోయారు."

"ఎరిగేలే నువ్వు నోరుమూసుకో. ఇక అతడి దగ్గరికి వెళ్ళావో ఒళ్ళు ఒలిచేస్తాను. నాకు మనశ్శాంతి లేకుండా చేస్తున్నావు"

"మీకు మనశ్శాంతి లేకపోవడానికి ఏం చేస్తున్నానండి."

"ఇంకేం కావాలి. ఆ కిటికీలోనుంచి చూస్తూ వాళ్ళు అలా ఉన్నారు. ఇలా ఉన్నారు. మనం ఎప్పుడూ అలా ఉండలేదు కదా అని ఏడుపు చూస్తున్నావా. అది చాలదూ. ఇక వాళ్ళ ఊసెత్తావా పళ్ళురాల గొడ్తాను."

"పళ్ళు రాలగొడతారా! ఏమన్నానని! నేను కనక మీతో వేగుతున్నాను మరొకత్తెతే ఎప్పుడో నుయ్యో గొయ్యో చూసుకునేది. ఏమన్నానని అప్పుడే తిట్లు మొదలెట్టారు."

"నోరుమూసుకు అవతలికి పోతావా పోవా!—ఇదిగో ఇప్పుడే చెపుతున్నాను. రాత్రిళ్ళలో ఆ వాళ్ళ ఇంటువైపు కాలెయ్యకు. నీకెన్నిసార్లు చెప్పినా బుద్ధి రాకుండా ఉంది నీకు చెప్పే కన్నా ఆగోడకు చెప్పే మేలు. పొద్దున్న వంటింట్లో ఇంగువ తగలేశావు. నేనేదో ఏమరుపాటున తినేశాను. ఈ పూట నేను మంచినీళ్ళు తాగి పడుకుంటాను." అన్నారు పరంధామయ్యగారు.

★


**డాక్టర్ డిగ్రీ పొందండి!**

ఇంటిలో తీరికగా కూర్చొని వుంటూనే, పోస్టల్ ట్యూషన్ పొంది, ప్రభుత్వ రెజిస్ట్రేషన్ పొందిన కాలేజి ద్వారా మీరు డిప్లొమా పొందవచ్చును. ఉచిత ప్రాస్పెక్టస్ కు వ్రాయండి.

ndian Homoeo-pathic College
(AWM) Jullundur City

**A PRACTICAL GUIDE TO ANDHRA PRADESH T. A. Rules By**

శ్రీ కె. రమణస్వామి, సీనియర్ యు. డి. ఎ. ఎస్. అకౌంటెంట్ & ట్రెయినింగ్ సూపరింటెండెంటు, అకౌంటెంటు జనరల్ ఆఫీసు, (ఏ.పి.). మద్రాసు-2. కాపీకు:
15, శింగారచారి వీధి, మద్రాసు-17.
వెల రూ 8 :: పోస్టేజీ అదనం

పోస్టల్ ట్యూషన్ ద్వారా

**చిత్రకళను అభ్యసించండి**



మిత్రులారా,

ఒక అవకాశం నేడు మీ సాన్నిధ్యంలో ఉన్నది. ఇండియాలోగాని, బయటగాని మీరు ఎక్కడున్నా చిత్రకళ సులభమైన పోస్టల్ ట్యూషన్ ద్వారా నేర్చుకొనవచ్చును. పాఠములు సులభమైన ఇంగ్లీషులో అనేకమైన డ్రాయింగులతో బోధింపబడును. పురుషులుమాత్రమే కాదు, స్త్రీలుకూడ వందలాదిగా చేరుచున్నారు. మీరును నేడు ఎందుకు చేరకూడదు? 25 న. పై. స్టాంపులు పంపుచు మీ అడ్రసు ఇంగ్లీషులో స్పష్టంగా తెలుపుచు ప్రాస్పెక్టస్ కు వ్రాయండి.

SANTHANU'S ART INSTITUTE,
C/o. CHITIRAKULLAN.
Chintadripet, MADRAS-2.

ఇది దక్షిణఇండియాలో సుప్రసిద్ధులైన ఆర్టిస్టు శంతానుగారిచే నడుపబడుచున్నది.